# ఇంక్విలాబ్ జిందాబాద్. విప్లవం వర్ధిల్లాలి

-నేటి యువతీ యువకులకు ఆదర్శం

-స్వాతంత్ర సమరయోధులు

-చిరునవ్వుతో ఉరికంభమెక్కిన అమర యోధులు

-మాల్ మార్కెట్ లో ఘనంగా వర్ధంతి వేడుకలు



యాచారం సూర్య న్యూస్ (మార్చి 23):. పరాయి పాల నుండి మాతృభూమి విముక్తి కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా చిరునవ్వుతో ఊరి కంభం ఎక్కి, ఇంకిలాబ్ జిందాబాద్ నినాదాలు చేస్తూ దేశ స్వతంత్ర కోసం ప్రాణాలకు ఇచ్చిన వీరులకు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాలు మార్కెట్ లో వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సిపిఎం నేతలు నివాళులు అర్పించారు. ఆదివారం ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజు గురు, సుఖ దేవ్ చిన్న వయసులో స్వాతంత్ర ఉద్యమానికి ఆకర్షితులై దేశంలో ఎంతోమంది యువతి యువకులకు ఆదర్శంగా నిలిచారు. బ్రిటిష్ పాలన అంత ముందు చాలని, భారదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఉద్యమాన్ని నిలబెట్టిన యోధులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. దేశ ప్రజల గుండెలలో చెరగని ముత్రం వేసుకున్నారు, మహనీయుల బాటలో దేశ ప్రజలందరూ నడవాలని వారు పిలుపునిచ్చారు. వారి ఆశయాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి పౌరునికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి ప్రభుత్వాలు ధనవంతులకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలపై ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో చందు నాయక్, తావు నాయక్, బి సత్యనారాయణ, బుగ్గ రాములు, ఆంజనేయులు, బోల్గం శ్రీశైలం, గిరి యాదయ్య, రమేష్, శివాని, సాయికుమార్, శివకుమార్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలు పరిష్కరించడంలో

# కేంద్ర ప్రభుత్వం విఫలం



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 23

రైతు సమస్యల పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చేయనిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా 15వ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం రైతు సమస్యల పరిష్కారం కోసం సమరసిల పోరాటాలు నడిపిన చరిత్ర తెలంగాణ రైతు సంఘానికి ఉందన్నారు. దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు చేపడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర మద్దతు ధర కల్పించాలని పోరాడుతుందన్నారు. దేశంలో వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం కోసం స్వామినాథ్ కమిషన్ సూచనలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి పట్టింపుతనం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని పెట్టుబడుదారులకు తాకట్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలు రైతు సంఘాల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా తాత్వాలీకంగా రద్దు చేస్తున్నట్లు 2024లో పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారన్నారు. కానీ ఆచరణలో అమలు చేయకపోగా సంస్కరణల పేరుతో రైతాంగాన్ని నిన్న ముంచే చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని విద్యాసాగర్ రావు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మోహినుద్దీన్, జిల్లా కార్యదర్శి గిరిజ రామచంద్రయ్య, సుదర్శన్ రెడ్డి, పోలే వెంకటయ్య, ఉజ్జిని అంజల్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మండల కేంద్రంలో భగత్ సింగ్, రాజు గురు, సుక్కదేవుల, 94వ వర్ధంతి: - సిపిఎం

సిపిఎం చండూరుమండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ



చండూరు మార్చి 23 (సూర్య టుడే):

షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ల 94 వ వర్ధంతి ఆదివారం రోజు చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులని దేశం కోసం ప్రాణ త్యాగానికైనా వెనకాడని వీరుల చరిత్రని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నేటి సమాజంలో స్వేచ్ఛా స్వాతంత్రం ని పాలకవర్గం మతం వైపు కులం వైపు నడిపిస్తూ స్వేచ్ఛగా మాట్లాడితే దేశ ద్రోహులని ముద్ర వేస్తూ కేసులు పెడుతూ జైల్లో పెడుతున్నారు ఎదిరించాలి నేటి యువతరం అని అన్నారు. మతోన్మాద రాజకీయాలు చేస్తూ మనిషిని మనిషిగా ప్రేమించకుండా మతం వైపు కులం వైపు నడిపిస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. భగత్ సింగ్ కేవలం స్వాతంత్ర ఉద్యమంలోనే స్వేచ్ఛ స్వతంత్రం కాకుండా కుల మత లకు అతీతంగా మూఢత్వాలకు వ్యతిరేకంగా మనిషిని మనిషి సమానత్వం గౌరవం దక్కినప్పుడే నిజమైన స్వాతంత్రం అని అన్నాడు భగత్ సింగ్ అన్నాడు. కానీ నేడు భావితరం భవిష్యత్తుని డ్రగ్స్ మత్తు పదార్థాల వైపు మళ్లిస్తూ ఆలోచన జ్ఞానాన్ని నశింప చేస్తూ కేవలం మతం వైపు రాజకీయాలు నేటి పాలకవర్గాలు వాటిని ఎండగట్టాలని ఆయన మండిపడ్డారు మరో ఆత్మగౌరవం పోరాటం చేయాల్సి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎం. వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కంచర్ల అంజయ్య, ఈరటి వెంకటయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను కొనసాగించాలని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన - ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి





చండూరు మార్చి 23 (సూర్య టుడే):

కందాల రంగారెడ్డి స్మారక భవనంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభిస్తూ మాట్లాడుతూ అతిపిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ఉరి తాళ్లను ఏగతాళి చేసిన మహనీయులని అన్నారు దేశభక్తి చిన్న వయసు నుండి పుణికపుచ్చుకొని పరాయి పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించిన భగత్ సింగ్ అని కొనియాడారు ప్రాణ త్యాగాలను త్యాగం చేసి సాధించిన స్వాతంత్రంలో నేటికి కూడా అందరికీ ఉచిత విద్య వైద్యం అందించకపోవడం పాలకుల పరిపాలన కారణమని అన్నారు. సేవా రంగమైన రాజకీయాలను కూడా వ్యాపార రంగంగా మార్చి ప్రజలను మభ్యపెట్టి గద్దనెక్కుతున్నారని అన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం అవినీతి పెరుగుదల సమాజం ఎటువైపు వెళుతుందని అన్నారు. విద్యార్థి యువత మహనీయుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలని, రాజ్యాంగ ఫలాలను అందరికీ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం అని అన్నారు. ప్రభుత్వాల మార్పు కాదు ప్రజల జీవన విధానం మారాలని అన్నారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ పోరాటాలకే పరిమితం కాకుండా రక్తదాన శిబిరాలతో సేవా కార్యక్రమాలలో ముందంజలో ఉంటుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ విజయమోహన్, ఎస్.ఐ. యాదగిరి గౌడ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, గోషిక కరుణాకర్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బోదాసు నరేష్ గుడ్డేటి సుజిత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు గండని లక్ష్మీపతి, పల్లె శివకుమార్, రత్నం శ్రీకాంత్, నత్తి నరేష్, సామిడి నాగరాజు రెడ్డి, మానే కుమారస్వామి, బోయ పృధ్వి, వనం విజయ్ కుమార్, జంగిలి మహేష్, బోయ నగేష్, జంగిలి సాయి,సుక్క శ్రీకాంత్, దోనూరి శ్రావణ్, సంతోష్, పాలమాకుల రాకేష్, చింతకింది సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లి అనసూయమ్మ, పుష్పాలత కు అభినందనలు

## అభినందిస్తున్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ జ్యోతి భీమ్ భరత్..





షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 23): షాద్ నగర్ నియోజకవర్గం లో కేశంపేట మండలం లో కాంగ్రెస్ పార్టీ ఐ కమాండ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పనిచేసి న మహిళలకు ఏఐసీసీ ఢిల్లీ నుండి వచ్చిన జాబితాలో పేర్లు ఉన్నవారికి గాంధీ భవన్ లోఅభినందన లునిర్వహిం చారు. అందులో షాద్ నగర్ నియోజకవర్గం బి- బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కేశంపేట మండల కేంద్రానికి చెందిన జూపల్లి అనసూయమ్మ ముదిరాజ్ మరియు కేశంపేట మండలం మహిళా అధ్యక్షురాలు పుష్పలత గారిని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పనిచేసిన ఇద్దరికీ ఏఐసీసీ ఢిల్లీ నుండి వచ్చిన జాబితాలో పేర్లు ఉన్నందునగాంధీభవన్ (హైదరాబాద్)లో స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు గారి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ జ్యోతి భీమ్ భరత్, షాద్ నగర్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత చేతుల మీదుగా జూపల్లి అనసూయమ్మ ముదిరాజ్ గారిని, పుష్పలతను, అభినందిస్తూ..ఏఐసీసీ ఢిల్లీ నుండి వచ్చిన ఆర్డర్ పత్రాన్ని అందించారు. అనసూయమ్మ, పుష్పలత మాట్లాడుతూ... షాద్ నగర్ నియోజకవర్గం బి-బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా పనిచేస్తూ.. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు చేపించినందుకుగాను ఢిల్లీ ఏఐసీసీ నుండి అభినందనల పత్రాలు పంపియడంతో జిల్లా అధ్యక్షురాలు మరియు షాద్ నగర్ తాలూకా అధ్యక్షురాలు గార్ల చేతుల మీదుగా అభినందన పత్రాలు తీసుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి మరియు స్టేట్ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత రావు గారికి రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీ జ్యోతి భీమ్ భరత్ గారికి, షాద్ నగర్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత గారికి, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి గారికి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులకు, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లకు, మరియు సహకరించిన పెద్దలకు మహిళా మణులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులకు, నియోజకవర్గం ,మండల మహిళ సోదరులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక మాజీ చైర్మన్ పరామర్శించిన - నాయకులు



చండూర్ మార్చి 23 (సూర్య టుడే):

కాలు ఫ్రాక్చర్ కావడంతో హైదరాబాద్ లోని తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ను కలిసి పరామర్శించారు మునుగోడు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, విలేఖరులు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ మాట్లాడుతూ పల్లె రవికుమార్ గౌడ్ పూర్తి ఆరోగ్యంగా త్వరగా కోలుకొవాలనీ ఆశిస్తున్నమన్నారు. ప్రజా క్షేత్రంలో రాజకీయంగా మరియు జర్నలిస్టుగా తెలంగాణ రాష్ట్రంలో రవి గౌడ్ జర్నలిజం పరంగా క్రియాశీలక పాత్ర పోషించి జర్నలిస్టులకు, ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. ఇక ముందు కూడా ప్రజలకు మరెన్నో సేవలు అందించడానికి త్వరగా ప్రజా క్షేత్రంలోకి రావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహా న్యూస్ మునుగోడు నియోజకవర్గ రిపోర్టర్ ఆడెపు పరమేశ, వర్కాల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



చండూరు మార్చి 23 (సూర్య టుడే):

హైదరాబాద్ లో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, జన్మదిన వేడుకలు వారి గృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్ వారికి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ చండూర్ పట్టణ అధ్యక్షులు ఇరిగి శంకర్, ఇరిగి మల్లేష్, వర్కాల యాదయ్య, ఇరిగి శీను, ఇరిగి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
సోమవారం 24 మార్చి 2025

## ఘనంగా నిర్వహించిన టైక్వాండో పోటీలు

**ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కోడి శ్రీనివాసులు**




చండూరు మార్చి 23 సూర్య టుడే):
ఆదివారం రోజు నల్గొండ జిల్లా చండూరులో జరిగినటువంటి ఉమ్మడి నల్గొండ జిల్లా టైక్వాండో పోటీలు నిర్వహించడం జరిగింది. దీనిలో విద్యార్థినీ విద్యార్థులు మెడల్స్ సాధించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాంధీజీ విద్యాసంస్థల కరస్పాండెంట్ ట్రస్మ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని విద్యార్థులని ప్రోత్సహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ టైక్వాండో నేర్చుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు టైక్వాండో నేర్చుకోవాలని సూచించారు. అలాగే బిఎచ్ఐ విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయిలో కూడా మంచి మెడల్స్ సాధించి మన చండూరు కి మంచి పేరు తేవాలని కోరారు. చండూరు డివిజన్ తైక్వాండో అధ్యక్షులు నాగిళ్ల నరసింహా క్రీడాకారులని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల రమేష్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, చింత అనిల్ సెక్రటరీ, అంబేద్కర్, శ్రీకాంత్, సైదులు, రవి లు పాల్గొన్నారు.



పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి తదితరులు.
ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 23

## స్పీకర్ డిలైట్ అడ్మిషన్స్ ప్రారంభం



చండూరు మార్చి 23 (సూర్య టుడే):
చండూర్ లో సాయిదుర్గ కాంప్లెక్స్ లోని ఇంగ్లీష్ లెక్చరర్ బొట్ట గిరి స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ ప్రారంభం కానున్నాయి. ఈ క్లాసెస్ లో విజువల్ ప్రెజెంటేషన్, డైలీ ప్రాక్టీస్ సెషన్, పబ్లిక్ స్పీకింగ్, గ్రూప్ డిస్కషన్, డెబిట్స్, రోల్ ప్లే, పోస్టర్ ప్రజెంటేషన్స్, ఫ్లూయిన్సేషన్, డైలీ డైస్ ఎక్స్పీరియన్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, రీడ్ అండ్ రైట్ క్లాసెస్, హ్యాండ్ రైటింగ్ క్లాసెస్, మొదలైనవి.

## భగత్ సింగ్ త్యాగం స్ఫూర్తిదాయకం

**ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి.**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.**



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి, మార్చి 23భారత స్వాత్రం త్ర్య పోరాటంలో భగత్ సింగ్ చేసిన పోరాటం స్ఫూర్తిదా యకం అయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు ఆదివారం రోజున ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దాస్య శృంఖలాలను విముక్తి చేయడానికి ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన వీరుడని చిరునవ్వుతో ఉరికంభం ఎక్కి తనను చంపినా తన ఆశయాలను చంపలేరు అంటూ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు ఇస్తూ మరణించాడని అలాంటి పోరాట యోధుడిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ ముదిరాజ్,మాజీ మంచాల మండలం అధ్యక్షులు ముచ్చర్ల వెంకటేష్, గ్రామ కార్యదర్శి
రమేష్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ వేదిరే రమణారెడ్డి,మార సురేష్, మాజివార్డు సభ్యులు సురేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, వాస్పరి కుమార్,ఎం డి. గాలిబ్ భాయ్, ఎం డి.ఇమ్రాన్,జక్కుల యాదగిరి, కోరే శ్రీను, మోహన్ రెడ్డి,లాలగారి గణేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు మంకు ప్రవీణ్,రైనా ముదిరాజ్, దూసరి రాజు, ఎం డి. అశు, ఆర్ల శ్రీకాంత్,వెంకటేష్,తిమ్మగల్ల గౌతమ్,జంగయ్య,ప్రభాకర్ లింగస్వామి, రాజు, మధు గ్రామ పెద్దలు కృష్ణయ్య,పాండు,పుల్లారెడ్డి, యాదయ్య,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ దర్గాలో మొక్కు చెల్లించిన తెలంగాణ మంత్రి వర్గం సభ్యులు నిర్వహిచినవారుదేవరకొండ ఏమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 23 నల్లగొండ జిల్లా, హుజూర్ నగర్ నియోజకవర్గంలోని ప్రముఖ పవిత్ర స్థలం జాన్ పహాడ్ దర్గా వద్ద మాజీ మంత్రి వర్యులు శ్రీ కుందూరు జానారెడ్డి గారు తన కుటుంబ సభ్యులతో కలిసి మొక్కు చెల్లించారు. ఈ సందర్భంగా శ్రీ జానారెడ్డి గారిని శుభాకాంక్షలు తెలియజేసేందుకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను కలుసుకున్నారు. వారిలో ఈరోజు పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి రోడ్ భవనాలు శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు
నల్గొండ ఎంపీ శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి మరియుప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ఎంఎల్సీ శ్రీ కేతావత్ శంకర్ నాయక్ మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటి రెడ్డి రాజ గోపాల్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్
నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం
కోదాడ ఎమ్మెల్యే శ్రీ ఉత్తమ్ పద్మావతి



నాగార్జున సాగర్ ఎమ్మెల్యే/శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి
తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామేల్
భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు బీఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లి(టీపీసీసీ సభ్యులు, పీఏసీఎస్



ఛైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి గారు,మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్ గారు, మాజీ కౌన్సిలర్ పొన్నబోయిన సైదులు గారు, ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ గారు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు

చండూరు మార్చి 23 (సూర్య టుడే):
ఆదివారం రోజు చండూర్ జామే మాజిద్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు ఖలీల్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం ఇఫ్తార్ విందు లో భాగంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలి అని కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థన చేస్తూ దువా చేస్తున్న చండూర్ పట్టణ ముస్లిం సోదరులు. ఈ సందర్భంగా ఖలీల్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి వస్తే వెనుకబడిన మన మునుగోడు నియోజకవర్గం అద్దం లా మారుతుందని చాలా అభివృద్ధి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా చండూర్ మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కోడి. గిరిబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, చండూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి. శ్రీనివాసులు, మాజీ వైస్ చెర్మెన్ దోటి సుజాత వెంకటేశం యాదవ్, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, కలిమికొండ జనార్దన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బానాబోనా రాము యాదవ్,



జిల్లా ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ, మాస కృష్ణా, బెల్లంకొండ శేఖర్, కల్లేట్ల మారయ్య, ఇరిగి వెంకటేశం, ఏకల ఆంజనేలు, సోమ లింగస్వామి, ప్రవీణ్, వాసు, విజయ్, ముస్లిం మత పెద్దలు మొలిసాబ్ ముజహిద్, ఖామర్, సాధక్, అహమద్, జావీద్, ఎజస్, గౌస్, ముజ్జు, లతీఫ్, జావీద్, రహీం బాబా,నిరంజన్ అలీ, సమీర్, వహీద్, సజ్జు, నాసర్,బషీర్, ఫెరోజ్,గౌస్, అఖిల్, అజిమ్, అలిం, ఆదిల్, హాశం, జాఫర్, జావీద్, యువత తదితరులు



అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం జడ్పీహెచ్ఎస్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 23 ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000-2001 సంవత్సరం పదవ తరగతి "పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" ఆదివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎన్ ఆర్ గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. దాదాపు 25 సంవత్సరాల తరువాత అందరూ ఒకచోట ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకోవడంతో విద్యార్థులందరూ అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ముందుగా వచ్చిన ఉపాధ్యాయులతో జ్యోతి ప్రజలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. విద్యార్థులకు కూడా జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు పొగాకు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1949లో ప్రారంభించారని నేను అదే పాఠశాలలో చదువుకొని అదే పాఠశాలకు ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించి ప్రధానోపాధ్యాయుడిగా కూడా పనిచేయడం జరిగింది. రాష్ట్రంలో ఉత్తమమైన పాఠశాలలగా మన పాఠశాల నిలవడం చాలా ఆనందంగా ఉందని మన పాఠశాల రాష్ట్రంలో డిజిటల్ తరగతులు, రోబోటిక్ లాప్స్ ఏర్పాటు చేసిన మొదటి పాఠశాలగా మన పాఠశాల నిలిచింది అనుకున్నారు. ప్రస్తుతం కూడా 550 యొక్క మంది పిల్లలు ఉన్నారని గవర్నమెంట్



పాఠశాలలో నో అడ్మిషన్ బోర్డు పెట్టడం మనం చాలా అరుదుగా చూస్తామని అన్నారు. ఇనోవేటివ్ కార్యక్రమాల్లో భాగంగా ఆకుకూరలు పండించడం జరుగుతుందని, ఉపాధ్యాయులకు నిజమైన ఆస్తి విద్యార్థులేనని తన విద్యార్థులు ప్రయోజకుడు అయినప్పుడే సంతోషం ఉంటుందని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొప్పు జంగయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, స్వరూప రాణి, టీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణ తదితర మిత్రులు పాల్గొన్నారు.